తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | శుక్రవారం | 31 - 07 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 3

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసిన వైస్ చైర్మన్ వెంకన్న

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ కు చెందిన ఆరె జహంగీర్ ఇటీవల మృతి చెందగా గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించే రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. చిన్న వయసు లోనే జహంగీర్ మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని వైస్ చైర్మన్ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లేపల్లి శ్రావణ్, ఇక్కిరి నాగరాజు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలి

ప్రజావారధి/మోత్కూరు

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని పనకబండ సర్పంచ్ లోతుకుంట రేణుక అన్నారు. మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో హరితహారంలో భాగంగా గురువారం గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఇచ్చిన మొక్కలను విధిగా సంరక్షించాలని కోరారు. పచ్చదనంతోనే ఆరోగ్యం బాగుంటుందని, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడం చెట్ల పెంపకంతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న హరితహారంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధారపు మల్లేష్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్ రాంపాక రవి, అప్పం జలంధర్, వడ్డేపల్లి విజయ, లోతుకుంట శివ, రాపోల్ రాజు, లోతుకుంట శ్రీశైలం, రాపోల్ లలిత, అక్బర్, సిబ్బంది వడ్డేపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**ప్రజావారధి/మోత్కూరు**
మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన దేవసరి వీరమ్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు. మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మయాదయ్య ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి నుంచి రూ.60 వేల చెక్కు మంజూరు కాగా వీరమ్మ కుటుంబానికి అందజేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు చింత చంద్రయ్య, 3వ వార్డు మెంబర్ ముక్కెర్ల మత్స్యగిరి, నోముల సాయిలు, తొంట నరేందర్, దేవసరి రాములు, ఎలుగు అయిలయ్య, వల్లందాసు వెంకన్న, ధర్మారెడ్డి, దేవసరి వెంకన్న, ఓర్సు చంద్రయ్య, భూమ యాదయ్య, గొలుసుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## కౌన్సిలర్లు గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య



**ప్రజావారధి/మోత్కూరు**
ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్లు గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య కోరారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌లో గురువారం విద్యార్థులకు కార్పెట్లు, బెడ్ షీట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఎంతో కృషి చేస్తున్నారని, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచారని, పాఠశాలల్లో ఆల్పాహారం అందించాలని నిర్ణయించారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిని వేముల స్వప్న, సిబ్బంది కామణి అరుణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో..

# వార్డుకు ఫీజుల దోపిడీని అరికట్టాలి

### రాష్ట్ర అధ్యక్షురాలు కోతి ఇందిర



ప్రజావారధి/శాలిగౌరారం

నల్లగొండ జిల్లా కేంద్రంలో, మున్సిపాలిటీల్లో ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో డొనేషన్స్ పేరుతో విచ్చలవిడిగా విద్యార్థుల వద్ద ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షురాలు కోతి ఇందిరకృపాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం శాలిగౌరారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీసీ, అడ్మిషన్ల పేరుతో వేలకు వేలు నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 'ప్రైవేట్ విద్యా సంస్థలు పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతున్నా విద్యాధికారులు, పాలక యంత్రాంగం చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తోందని మండిపడ్డారు. తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు మున్సిపాలిటీలో కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు దోపిడీకి అడ్డాగా మారాయని, నర్సరీ నుండి పదవ తరగతి వరకు పుస్తకాలకు రూ.5 వేల నుండి 15 వేల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం దండుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, జిల్లాలో అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉందని ఎద్దేవా చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# గీతన్నల చైతన్య యాత్ర ను జయప్రదం చేయండి

ప్రజావారధి/శాలిగౌరారం

గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గీతన్నల చైతన్య బస్సు యాత్ర ఆగష్టు 02 నుండి 18 వరకు నిర్వహిస్తున్నట్లు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్ తెలిపారు. గురువారం శాలిగౌరారంలో బస్సు యాత్ర పోస్టర్ ను గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర మహబూబాబాద్ జిల్లా మానుకోట నుండి ప్రారంభమై తెలంగాణలోని అన్ని జిల్లాలు తిరుగుతూ హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్దకు చేరుకుంటుందన్నారు. గీత కార్మికుల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచాలని, ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా నిధులను




వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలని, తాటి, ఈత, ఖర్జూర వనాలు పెంచాలని, ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడుగుంట్ల బుచ్చి రాములు గౌడ్, సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు, గౌడ యువజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు కల్లూరి లింగయ్య, తూర్పు గుంటి గౌడ సంఘం అధ్యక్షుడు గుజిలాల్ దేవేందర్ గౌడ్, కల్లూరి అంజయ్య, బండారు ధనుంజయ, బండారు శేఖర్, భూపతి శ్రీనివాస్, మహేష్, బీసు మల్లయ్య, నిమ్మల శ్రీనివాస్, శ్రీకాంత్, బొడ్డు సతీష్, చిత్తలూరి సైదులు, కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.